RNI-TELTEL/2017/72695

12 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :189

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మెడికల్‌లో మన సీట్లు మనకే

85% కాంపిటీటివ్ అథారిటీ కోటా సీట్లపై హైకోర్టు కీలక తీర్పు

అవి తెలంగాణ లోకల్ స్టూడెంట్స్‌కే చెందుతాయని ఉత్తర్వులు

జీవో 72ను సవాల్ చేస్తూ దాఖలైన 63 పిటిషన్లు డిస్మిస్

ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల పిటిషన్ల కొట్టివేత

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఏపీ విభజన తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లో 85 శాతం కాంపిటీటివ్ అథారిటీ కోటా సీట్లు తెలంగాణ లోకల్ స్టూడెంట్స్‌కే చెందుతాయని హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. నేషనల్ కోటా 15 శాతం సీట్లు పోగా.. మిగిలిన 85 శాతం కాంపిటీటివ్ కోటా సీట్లలో తమకూ తెలంగాణ విద్యార్థుల మాదిరి అడ్మిషన్లు ఉంటాయని ఏపీ విద్యార్థులు దాఖలు చేసిన 63 పిటిషన్లను డిస్మిస్ చేసింది. అడ్మిషన్ రూల్స్‌ను సవరిస్తూ ప్రభుత్వం తెచ్చిన 72కు చట్టబద్ధత ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ 59 పేజీల తీర్పును వెలువరించింది.ఏపీ విభజన చట్టంలోని 95వ సెక్షన్ ప్రకారం ఏపీ, తెలంగాణలోని టెక్నికల్, మెడికల్ కాలేజీల్లో జరిగే అడ్మిషన్లలో రెండు రాష్ట్రాల విద్యార్థులకు 85శాతం కోటాలో సీట్ల కేటాయింపులు జరగాలని, అయితే ఆ నిబంధన రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు తర్వాత నెలకొల్పిన కొత్త కాలేజీల్లోని సీట్లకు వర్తించదని హైకోర్టు చెప్పింది. "ఏపీ విభజన చట్టంలోని 95వ సెక్షన్ ప్రకారం.. ఏపీ,

## బీజేపీ ఓ విషసర్పం..

మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి

తమిళనాడు లాంటి ఇంట్లో పాము దూరకుండా చూసుకోవాలి

చెత్తను ఎత్తి పారేసినప్పుడే ఇది సాధ్యమని కామెంట్



హైదరాబాద్(శుభ తెలంగాణ): సనాతన ధర్మంపై వివాదాస్పద కామెంట్లు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్.. తాజాగా బీజేపీని టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఓ విష సర్పంలాంటిదని అన్నారు. ఆ విష సర్పానికి షెల్టర్ ఇచ్చే చెత్తలా ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ తయారైందని మండిపడ్డారు. పాము ఇంట్లోకి దూరితే.. దాన్ని బయటికి వెళ్లగొడితే సరిపోదని, అది మళ్లీ ఇంటి పరిసరాల్లోనే దాక్కుని ఉంటుందని బీజేపీని ఉద్దేశిస్తూ విమర్శించారు. టైమ్ చూసి మళ్లీ ఆ పాము ఇంట్లోకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ చెత్తను తొలగించినప్పుడే పాము అక్కడి నుంచి వెళ్లిపోతుందని చెప్పారు. వివరాలు 2లో.. తమిళనాడు లాంటి

## పంది పిండాల్లో మానవ మూత్రపిండాల అభివృద్ధి!

చైనా శాస్త్రజ్ఞుల పరిశోధన


1800 పిండాలకుగాను ఐదు సక్సెస్

తయారైన కిడ్నీల్లో 50-65 మానవ కణాలు..

మిగతావి పందివి

అవయవదానం భవిష్యత్తుపై గొప్ప ఆశలు రేకెత్తించిన పరిశోధన

హైదరాబాద్(శుభ తెలంగాణ): రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారి ప్రాణాలు కాపాడే వరం అవయవదానం. కానీ, వారికి సరిపడే అవయం ఇవ్వగలిగే దాతలు దొరకడమే కష్టం. రోడ్డు ప్రమాదాల్లో బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి మూత్రపిండాలు, గుండె, కాలేయం వంటి అవయవాలు.. చనిపోయినవారి నుంచి నేత్రాలు సేకరించడమే ప్రస్తుతం వైద్యులంతా అనుసరిస్తున్న విధానం. అలాకాకుండా.. మనకు కావాల్సిన అవయవాలను జంతువుల్లో పెంచుకోగలిగితే? ఇదే ఆలోచన



వివరాలు 2లో..

## భారత్-సౌదీలది వ్యూహాత్మక భాగస్వామ్యం

8కాలానుగుణంగా కొత్త అంశాలతో మరింత బలోపేతం: మోదీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): భారతదేశానికి అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రాంతీయ అంశాలు, అంతర్జాతీయ స్థిరత్వానికి ఈ భాగస్వామ్యం ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన సౌదీ యువరాజు మహమ్మద్-బిన్-సల్మాన్‌తో న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. మహ్మద్-బిన్-సల్మాన్ మాట్లాడుతూ.. వివరాలు 2లో..

## గణేశ్ మండపాలకు .. పర్మిషన్ అక్కర్లేదు

ఆన్‌లైన్‌లో ఇంటిమేషన్ ఇస్తే చాలు

మండపాలకు జియో ట్యాగింగ్

ఐదు దశల్లో యాక్షన్ ప్లాన్

విగ్రహ ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం దాకా ఏర్పాట్లు



హైదరాబాద్(శుభ తెలంగాణ): గణేశ్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలనే నిబంధనను పోలీసులు తొలగించారు. కేవలం సమాచారం ఇచ్చే విధంగా ఆన్‌లైన్ ఇంటిమేషన్ అప్లికేషన్లను అందుబాటులోకి తెచ్చారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సూచనల మేరకు ఈ సారి కొన్ని రూల్స్ ను మార్చారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో మండపాలకు ఎలాంటి అనుమతులు అవసరం లేకున్నా సమాచారం మాత్రం తప్పనిసరి అనే కండిషన్ పెట్టారు. డీజేలకు మాత్రం అనుమతులు లేవు. మండపం వద్ద పూర్తి వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇంటిమేషన్ ఫామ్స్ మంగళవారం నుంచి అందుబాటులోకి రానుంది. అందులో మండపాలను ఏర్పాటు చేయాలనుకునే వారు స్థానిక పీఎస్ పరిధిలో ఇంటిమేషన్ ఫామ్ పూర్తి చేయాలి. నిర్వాహకుల కాంటాక్ట్ నంబర్స్, మండపం ఏర్పాటు చేస్తున్న ఏరియా, కాలనీ, ఎన్నిరోజులకు వివరాలు 2లో..

## కృష్ణమోహన్‌రెడ్డికి ఊరట

ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే

రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభిం చింది. ఎమ్మెల్యేగా ఆయన ఎన్నిక చెల్లదని, సమీప ప్రత్యర్థి డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించాలంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే వివరాలు 2లో..

## గోద్రా లాంటి ఘటన జరగొచ్చు! అయోధ్యలో రామ మందిరం

ప్రారంభం తర్వాత జరిగే చాన్స్

ఉద్ధవ్ వివాదాస్పద వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం తర్వాత 'గోద్రా' లాంటి ఘటన జరిగే అవకాశం ఉందన్నారు. రామాలయం పేరిట బీజేపీ ఈ కుట్ర చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. మహారాష్ట్రలోని జలగావ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఉద్ధవ్ మాట్లాడుతూ.. అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవానికి దేశం నలుమూలల నుంచి బస్సులు, రైళ్లలో లక్షలాదిగా జనం తరలివస్తారన్నారు. అక్కడి నుంచి తిరిగి వెళ్లే సమయంలో ఏదో ఒక చోట గోద్రా లాంటి ఘటనలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఎక్కడో ఒక చోట దాడి జరగొచ్చని, బస్సులు తగలబెట్టడం, రాళ్లు రువ్వడం, మారణకాండ వివరాలు 2లో..

## మానవ హక్కులపై అడిగా పత్రికా స్వేచ్ఛ అంశాన్నీ లేవనెత్తాను..

మోదీతో భేటీపై బైడెన్.. భారత్ ప్రకటనలో లేని 'హక్కులు, స్వేచ్ఛ'

బైడెన్ టీమ్‌ను కూడా మీడియాతో మాట్లాడనివ్వలేదు: జైరాం రమేశ్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీలో జీ 20 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీతో జరిగిన భేటీలో మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ అంశాలను లేవనెత్తానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. సదస్సు ముగిసిన తర్వాత ఢిల్లీ నుంచి వియత్నాం పర్యటనకు వచ్చిన ఆయన రాజధాని హనోయ్‌లో మీడియా సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. 'మానవ హక్కులను గౌరవించాల్సిన అవసరం, బలమైన, సుసంపన్నమైన దేశ నిర్మాణంలో పౌర సమాజం, పత్రికా స్వేచ్ఛకు ఉన్న కీలక పాత్ర గురించి మోదీతో భేటీలో వివరాలు 2లో..

## కేసీఆర్.. ఖమ్మం నుంచి పోటీ చేస్తవా?

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్




హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో ముగ్గురిపైనే కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టారని మాజీ ఎంపీ, పీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, వివరాలు 2లో..

# గోద్రా లాంటి ఘటన జరగొచ్చు! అయోధ్యలో రామ మందిరం

- మొదటి పేజి తరువాయి

వంటివి జరుగుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా అల్లర్లు చోటుచేసుకుంటాయని, వాటిని బీజేపీ రాజకీయాలకు వాడుకుంటుందని ఆరోపించారు. 2002 ఫిబ్రవరిలో గుజరాత్‌లోని గోద్రా స్టేషన్‌లో సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలుకు నిప్పంటించడంతో 58 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. కాగా, ఉద్ధవ్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ మండిపడ్డారు. కొందరు వ్యక్తులు అధికార దాహంతో వారి సిద్ధాంతాలను మర్చిపోయారని విమర్శించారు. అధికారం కోసం పాకులాడుతూ ఉద్ధవ్ చేస్తున్న పనులను చూసి.. బాలాసాహెబ్ (శివసేన వ్యవస్థాపకుడు, ఉద్ధవ్ తండ్రి) ఉండి ఉంటే ఈ రోజు ఏం చేసేవారో తనకు తెలియడం లేదని చెప్పారు. కాగా, సనాతన ధర్మాన్ని అవమానించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని అనురాగ్ అన్నారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ నేత రాహుల్, శివసేన నేత ఉద్ధవ్ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తమిళనాడు మంత్రి ఉదయనిధి వ్యాఖ్యానించడం, తర్వాత అదే పార్టీకి చెందిన మరో నేత ఎ.రాజా సనాతన ధర్మాన్ని ఎయిడ్స్, కుష్ఠుతో పోల్చడం తెలిసిందే.

**ఇండియా సమన్వయ సమితి మొదటి సమావేశం రేపు**

న్యూఢిల్లీ: బీజేపీని గద్దె దించేందుకు దేశంలోని 28 ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడి స్థాపించిన ఇండియా సమన్వయ సమితి మొదటి సమావేశం బుధవారం ఢిల్లీలోని శరద్ పవార్ ఇంట్లో జరగనుంది. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి అవలంబించాల్సిన కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా తెలిపారు. రేపటి సమావేశానికి నాయకత్వం ఎవరు వహిస్తారని విలేకరులు మనోజ్‌ఝాను ప్రశ్నించగా.. ప్రజలకు మెరుగైన ప్రత్యామ్నాయం కోసమే తాము ఇండియాగా ఏర్పడ్డామని, తమ కూటమిలో ఎవరూ ఎక్కువ కాదు, ఎవరూ తక్కువ కాదు అందరూ సమానమేనని ఆయన చెప్పారు.

**బీజేపీ విషసర్పం**

బీజేపీ ఓ విష సర్పమని, ఆ విషసర్పానికి చెత్తకుప్పలాంటి అన్నాడీఎంకే ఆశ్రయమిస్తోందని తమిళనాడు మంత్రి ఉదయనిధి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "అన్నాడీఎంకే పాములకు ఆశ్రమిచ్చే పార్టీగా మారిపోయింది. చెత్తకుప్ప నుంచే పాము మన ఇంట్లోకి చొరబడుతుంది. పాము ఇంట్లోకి రాకుండా ఉండాలంటే.. మన ఇంటి చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి. తమిళనాడు మన ఇల్లు. బీజేపీ ఓ విష సర్పం. అన్నాడీఎంకే మన ఇంటి చుట్టుపక్కలుండే చెత్త. మనం ఆ చెత్తను తీసేసే వరకు విషసర్పం తొలగిపోదు. అందుకే సర్పంలాంటి బీజేపీ నుంచి విముక్తి పొందాలంటే దానికి ఆశ్రమిస్తున్న అన్నాడీఎంకేను కూడా తొలగించాల్సిందే" అంటూ ఉదయనిధి వ్యాఖ్యానించారు.

# మానవ హక్కులపై అడిగా పత్రికా స్వేచ్ఛ అంశాన్నీ లేవనెత్తాను..

- మొదటి పేజి తరువాయి

లేవనెత్తాను' అని వివరించారు. అయితే బైడెన్‌తో భేటీపై మోదీ ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో మాత్రం ఈ అంశాల ప్రస్తావన లేదు. వారి భేటీ సందర్భంగా మీడియాను అనుమతించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో మోదీపై కాంగ్రెస్ విమర్శలు సంధించింది. 'మేం ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టం. మిమ్మల్ని పెట్టనివ్వం' అని బైడెన్‌తో మోదీ చెప్పి ఉంటారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. బైడెన్ టీమ్‌ను కూడా మీడియాతో మాట్లాడేందుకు కూడా మోదీ ప్రభుత్వం అనుమతించలేదని ఆయన ఆరోపించారు. జూన్‌లో మోదీ అమెరికా పర్యటన సందర్భంగా బైడెన్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా వాల్‌స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ సబ్రినా సిద్ధిఖీ ముస్లింలు, ఇతర మైనారిటీల పట్ల మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రశ్నించారు. దాంతో ఆమె సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. ఈ వేధింపులను వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ నేపథ్యంలో మోదీతో భేటీలో మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ అంశాలను లేవనెత్తానని బైడెన్ తెలపడం గమనార్హం. వియత్నాం పర్యటనకు వచ్చి ఆ దేశంతో బలపడిన తమ బంధాన్ని చాటిచెప్పడం ద్వారా చైనాతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలుపెట్టేందుకు తాను ప్రయత్నించడం లేదని బైడెన్ స్పష్టం చేశారు.

**రైతు హక్కులపై ఢిల్లీలో సదస్సు**

రైతుల హక్కులకు సంబంధించి మొట్టమొదటి అంతర్జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఢిల్లీలో ప్రారంభించనున్నారు. ఢిల్లీలోని పూసా కాంప్లెక్సులో నాలుగు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. మంగళవారం ఈ సదస్సుతో పాటు ప్లాంట్ అథారిటీ సెంటర్‌ను కూడా ముర్ము ప్రారంభిస్తారు. జీవ వైవిధ్యాన్ని కాపాడటంతో విశేష కృషి చేస్తున్న 6 రైతు సంఘాలకు, 20 మంది రైతులకు అవార్డులను కూడా ప్రదానం చేస్తారు.

**ఇంకా భారత్‌లోనే కెనడా ప్రధాని!**

జీ-20 సదస్సు కోసం భారత్‌కు వచ్చిన కెనడా ప్రధాని ట్రూడో విమానంలో సాంకేతికలోపం తలెత్త డంతో భారత్‌లోనే చిక్కుకుపోయారు. కెనడా సాయుధ బలగాలకు చెందిన విమానం కోసం ఆయన ఎదురుచూస్తున్నారని, మంగళవారం కెనడా బయల్దేరే అవకాశ ముందని టొరంటోసన్ పత్రిక స్పష్టం చేసింది. జీ-20 సదస్సులో భారత్ సహా ప్రపంచదేశాలు ట్రూడోను నిర్లక్ష్యం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

**ఢిల్లీ డిక్లరేషన్‌తో సానుకూల సంకేతాలు: చైనా**

భారత్‌లో జరిగిన జీ20 సదస్సుపై ఎట్టకేలకు చైనా మౌనాన్ని వీడింది. న్యూఢిల్లీ డిక్లరేషన్ ప్రపంచానికి సానుకూల సంకేతాలను పంపించిందంటూ ఒక ప్రకటనలో కొనియాడింది. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడేందుకు దేశాలన్నీ కలిసి పనిచేస్తున్నాయన్న సందేశాన్ని ఇచ్చిందని అభిప్రాయపడింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రత్యేక ప్రతినిధి మావో నింగ్ విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించారు. కాగా.. ప్రపంచ రాజకీయాలకు సాధనంగా మారనంత వరకూ భారత్-పశ్చిమాసియా-ఐరోపా ఆర్థిక నడవాను స్వాగతిస్తామని చైనా పేర్కొంది

# మెడికల్‌లో మన సీట్లు మనకే

- మొదటి పేజి తరువాయి

తెలంగాణల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ఉన్నత, సాంకేతిక విద్య, వైద్య విద్య సీట్ల భర్తీలో పదేండ్లపాటు రెండు రాష్ట్రాలకు కాంపిటీటివ్ అథారిటీ కోటాలో సమాన అవకాశాలు కల్పించాలి. 2014 జూన్ 2వ తేదీ నుంచి పదేండ్ల వరకు కొనసాగే ఆ నిబంధన.. అప్పటికే ఉన్న కాలేజీల్లోని సీట్లకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత అంటే 2014 జూన్ 3వ తేదీ తర్వాత ఏర్పాటైన విద్యాసంస్థల్లో ఆ నిబంధన వర్తించదు. 2017 అడ్మిషన్ రూల్స్‌కు సవరణ చేస్తూ జీవో 72 జారీ సమర్థనీయమే.

ఈ రూల్స్‌ను పార్లమెంట్ చేయాలన్న వాదన సరికాదు. తెలంగాణ అసెంబ్లీ సవరణ చేయవచ్చు" అని స్పష్టం చేసింది. కొత్త మెడికల్ కాలేజీల్లో 85శాతం సీట్లు పూర్తి తెలంగాణ విద్యార్థులకే చెందుతాయన్న తెలంగాణ ప్రభుత్వ వాదనను సమర్థించింది. ఎంబీబీఎస్, డెంటల్ సీట్ల విషయంపై జులై 3న ఇచ్చిన జీవో నంబర్ 72 సరైనదేనని స్పష్టం చేసింది. ఈ నిబంధనల సవరణ రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం కాదని ప్రకటించింది.

**ఆలిండియా కోటాలో పోటీ పడొచ్చు**

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన 20 ప్రభుత్వ, 14 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని సీట్లలో 85శాతం స్థానిక విద్యార్థులకు చెందుతాయని హైకోర్టు తెలిపింది. ఆలిండియా కోటా 15శాతం సీట్ల కోసం ఏపీ విద్యార్థులు పోటీ పడవచ్చని చెప్పింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటునాటికి ఉన్న కాలేజీల్లో నిబంధన 95 వర్తిస్తుందని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కూడా వేరే వాదన చేయలేదని, ఆ ప్రకారమే అడ్మిషన్లు ఉన్నాయని చెప్పిందని గుర్తు చేసింది. ఇక్కడ వంద శాతం రిజర్వేషన్లు లేవని, 85 శాతం కాంపిటీటివ్ అథారిటీ కోటా సీట్లకే వంద శాతం స్థానికులకు రిజర్వేషన్ ఉందని తెలిపింది. మిగిలిన 15 శాతం ఆలిండియా కోటా సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థుల మాదిరిగానే ఏపీ విద్యార్థులు సీట్లు సాధించుకోవచ్చని తెలిపింది. అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన తర్వాత నిబంధనల సవరణ జీవో 72 వెలువడిందన్న పిటిషన్ల వాదనను కొట్టేసింది. జూన్ 3న నిబంధన సవరణ జీవో వచ్చిందని, మెడికల్ అడ్మిషన్ల నోటిఫికేషన్ జూన్ 6న వచ్చిందని గుర్తుచేసింది. అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాత పిటిషన్లను కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.

# గణేశ్ మండపాలకు .. పర్మిషన్ అక్కర్లేదు

- మొదటి పేజి తరువాయి

నిమజ్జనం చేస్తారనే వివరాలు నింపాల్సి ఉంటుంది. పోలీసుల నుంచి ఎలాంటి సర్వీస్? కావాలో కూడా అందులో పేర్కొనాలి.

**ప్రతి ఒక్కరి దగ్గర సమాచారం**

ఆన్?లైన్?లో వచ్చిన సమాచారం మేరకు ఏ పోలీస్?స్టేషన్? పరిధిలో ఎన్ని విగ్రహాలు.. ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారన్న విషయం పోలీసులకు ఈజీగా తెలిసిపోతుంది. వీటన్నింటికీ జియో ట్యాగ్ ఇస్తారు. ఈ వివరాలన్నీ స్థానిక పీఎస్ ఎస్‌హెచ్ఓ, బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ సిబ్బందికి అందుబాటులో ఉంటాయి. దీంతో ప్రతి మండప నిర్వాహకులతో ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది కాంటాక్ట్‌లో ఉంటారు. బందోబస్తు, నిమజ్జనానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు.

పర్యావరణం కోసం మట్టి వినాయకులనే వాడండి

పర్యావరణ పరిరక్షణ, వాతావరణం, నీటి కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజించాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను మంత్రి పంపిణీ చేశారు.

**ప్రతి మండపంపై ఫోకస్**

మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ఇంటిమేషన్ ఫామ్ తోపాటు పీఎస్‌లో అప్లికేషన్స్‌ను అందుబాటులో ఉంచాం. నిర్వాహకులకు క్యూఆర్ కోడ్ ఇస్తాం. విగ్రహాలు పెట్టిన మూడో రోజు నుంచి ఫీల్డ్ ఆఫీసర్లు సందర్శిస్తారు. అవసరమైన బారికేడ్లు, సీసీ టీవీలు, భక్తుల క్యూ- మెయింటెనెన్స్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అవసరాలను గుర్తించి ఏర్పాట్లు చేస్తాం. చివరగా నిమజ్జనం కోసం చర్యలు తీసుకుంటాం. ఈ ప్రక్రియ అంతా ఐదు దశలుగా విభజించి పూర్తి చేస్తాం. ప్రతి మండపంపై ఫోకస్ ఉంటుంది.

## భారత్-సౌదీలది వ్యూహాత్మక భాగస్వామ్యం

- మొదటి పేజి తరువాయి

భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జీ-20 సదస్సు వల్ల యావత్ ప్రపంచానికి ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా.. మోదీ-సల్మాన్‌ల ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థికం, రక్షణ, సాంస్కృతిక సహకారం, ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలు, రాజకీయం తదితర అంశాలపై ఒప్పందాలు జరిగినట్లు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య 2022-23 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం విలువ రూ.4.37 లక్షల కోట్లు(52.75 బిలియన్ డాలర్లు)గా ఉన్నట్లు.. గతంతో పోలిస్తే.. ఇది ఆల్-టైమ్ రికార్డు అని కేంద్ర గణాంకాలు స్పష్టం చేశాయి. 2019లో ప్రధాని మోదీ రియాధ్ పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య రక్షణ సహకారంపై సంయుక్త కమిటీ(జేసీడీసీ), భారత్-సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఏర్పాటైన విషయం తెలిసిందే. సల్మాన్ భారత్‌లో పర్యటించడం ఇది రెండోసారి.

## బీజేపీ ఓ విషసర్పం..

- మొదటి పేజి తరువాయి

తమ ఇంట్లో చెత్తలాంటి అన్నాడీఎంకే పార్టీని నిర్మూలించినప్పుడే.. విష సర్పం లాంటి బీజేపీ వెళ్లిపోతుందన్నారు. నైవేలీలో డీఎంకే ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ ఇంట్లో జరిగిన పెండ్లికి హాజరైన ఉదయనిధి.. ఈ కామెంట్లు చేశారు.

**గతంలో మోదీని పాముతో పోల్చిన రాజా**

లోక్‌సభ ఎంపీ, డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ.రాజా కొన్ని రోజుల కింద ప్రధాని మోదీని పాముతో పోల్చారు. అందరూ విష సర్పం లాంటి మోదీ కాటేయకుండా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుంటారని, అందుకు సరైన విరుగుడు ద్రవిడమే అని రాజా కామెంట్లు చేశారు. ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మం'పై చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. సనాతన ధర్మం డెంగ్యూ, మలేరియా లాంటిదని.. దీన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని విమర్శించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని అన్నారు.

## పంది పిండాల్లో మానవ మూత్రపిండాల అభివృద్ధి!

- మొదటి పేజి తరువాయి

చైనాలోని గువాంగ్‌ఝౌ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ బయోమెడిసిన్ అండ్ హెల్త్ పరిశోధకులకు వచ్చింది. ఈ ప్రయోగానికి వారు పందులను ఎంచుకున్నారు. పరిశోధనలో భాగంగా మొత్తం 1820 పంది పిండాలను తీసుకుని.. వాటిలో సొంత మూత్రపిండాలు అభివృద్ధి చెందకుండా రెండు జన్యువులను తొలగించారు. వాటి స్థానంలో మానవ మూలకణాలను ప్రవేశపెట్టారు. ఆ మూలకణాలు పందుల శరీరాల్లో పెరగడానికి వీలుగా వాటిలో రెండు కీలక జన్యువుల శక్తిని జన్యు ఇంజనీరింగ్ ద్వారా పెంచారు. అలా మానవ మూలకణాలను చొప్పించిన పంది పిండాలను.. 13 పందుల పునరుత్పత్తి వ్యవస్థల్లో ప్రవేశపెట్టి 25 నుంచి 28 రోజులు వేచిచూశారు. అనంతరం ఆ పిండాలను బయటకు తీసి పరిశీలించగా.. 1820కిగాను కేవలం 5 పిండాల్లో మాత్రమే ఈ 'హైబ్రీడ్ మూత్రపిండాలు' మీనియేచర్ ట్యూబ్యూల్స్ వంటివాటితో విజయవంతంగా అభివృద్ధి చెందాయి. ఆ మూత్రపిండాల్లో 50-65 శాతం వరకూ మానవ కణాలు కాగా.. మిగతావి పంది కణాలు. అవయవదానం భవిష్యత్తుపై గొప్ప ఆశలు రేకెత్తించే ఫలితం ఇదని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ టెక్సస్ సౌత్‌వెస్టర్న్ మెడికల్ సెంటర్‌కు చెందిన ప్రొఫెసర్ జున్ వు దీన్నో ముఖ్యమైన పరిశోధనగా అభివర్ణించారు. 2017లో ఆయన నేతృత్వంలోని బృందం మనిషి, పంది కణాలు కలగలిసిన పిండాలను సృష్టించగలిగిందిగానీ.. వాటిలో మానవ కణాల సంఖ్య బహుస్వల్పం. ఇప్పుడు చైనా పరిశోధకులు అభివృద్ధి చెందిన మూత్రపిండాల్లో మానవ కణాల సంఖ్య 50 నుంచి 65 శాతం దాకా ఉండడమంటే చాలా గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు.

## కృష్ణమోహన్‌రెడ్డికి ఊరట

- మొదటి పేజి తరువాయి

విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో హైకోర్టులో ఎందుకు వాదనలు వినిపించలేదని కృష్ణమోహన్‌రెడ్డిని ప్రశ్నించింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం జవాబిస్తూ.. కోర్టు నుంచి వచ్చిన నోటీసుల గురించి తమకు తెలియదని, కృష్ణమోహన్ రెడ్డి బంధువు ఆనంద్‌రెడ్డి నోటీసులను అందుకున్నారని, అందుకే తాము వాదనలు వినిపించలేకపోయామని చెప్పారు. దీంతో, "హైకోర్టులో కేసు నడుస్తున్నట్లు 2019 నుంచి 2023 వరకు మీకు తెలియదంటే నమ్మలేం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే మీడియాలో కేసు గురించి కథనాలు వచ్చిన తర్వాత డాక్యుమెంట్ల కోసం తాము కోర్టులో అప్లికేషన్ వేశామని ఆర్యమ సుందరం బదులిచ్చారు. కాగా, "మెరిట్స్ ప్రకారం కృష్ణమోహన్‌రెడ్డికి ఆరు బ్యాంకు ఖాతాలు ఉండగా.. రెండింటి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని హైకోర్టు గుర్తించింది. అలాగే, వ్యవసాయ భూమి వివరాలను కూడా అఫిడవిట్‌లో పేర్కొనలేదు." అని ధర్మాసనం ప్రస్తావించింది. సుందరం వాటిపై వాదిస్తూ.. వ్యవసాయ భూమిని 2018లోనే విక్రయించారని, అందుకు సంబంధించిన సేల్ డీడ్ ఉందని చెప్పారు. కృష్ణమోహన్ రెడ్డికి ఐదు బ్యాంకు ఖాతాలు ఉంటే అందులో మూడు సేవింగ్స్ ఖాతాలని తెలిపారు. అఫిడవిట్‌లో డిపాజిట్ ఖాతాలు మాత్రమే పొందుపరచాలని ఉందని వివరించారు. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన డీకే అరుణ కొద్దిరోజుల్లోనే బీజేపీలో చేరినందున ఆమెను ఎమ్మెల్యేగా ప్రకటించడానికి లేదని వాదించారు. డీకే అరుణ తరఫున జంధ్యాల రవిశంకర్ వాదిస్తూ.. హైకోర్టు తీర్పును అనుసరించి డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. బ్యాంకు ఖాతాల వివరాలు అఫిడవిట్‌లో పేర్కొనకపోవడం ఎన్నికల చట్టాలకు విరుద్ధమన్నారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం.. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది. రెండు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. స్టే తర్వాత ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి స్పందిస్తూ డీకే అరుణ తప్పుడు వివరాలతో హైకోర్టును తప్పుదోవ పట్టించారన్నారు. ఇందుకు ఆమెపై పోలీసు కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.

## కేసీఆర్.. ఖమ్మం నుంచి పోటీ చేస్తవా?

- మొదటి పేజి తరువాయి

హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటల రాజేందర్‌తో పాటు తనపైనే కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారని చెప్పారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని తన క్యాంప్ ఆఫీస్?లో మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. తాను ఎక్కడి నుంచి పోటీ చేస్తానోనన్న దానిపై ప్రత్యేకంగా నిఘా పెట్టారన్నారు.తాను కొత్తగూడెం నుంచి పోటీ చేస్తే బీఆర్ఎస్ నుంచి వనమా వెంకటేశ్వర రావును మార్చే చాన్స్? ఉందన్నారు. రేవంత్, ఈటల రాజేందర్?తో పాటు తాను పోటీ చేసే చోట్ల పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడేందుకు కేసీఆర్ ఇప్పటినుంచే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తనపై కుట్రలు, కుతంత్రాలు చేసే కన్నా కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడి నుంచైనా సరే పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఉమ్మడి జిల్లా నుంచి కేసీఆర్ నిలబడితే ఆయనపై పోటీకి సిద్ధమన్నారు. కేసీఆర్ ఖమ్మం నుంచి పోటీకి ముందుకు రావాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ** :శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురికి వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రి బిల్లుల పరిహారార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.11,62,000/- పదకొండు లక్షల అరవై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంబందించిన సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరి అయిన చెక్కులను బాధిత కుటుంబాలకి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి అందచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ
ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రసాద్ ,జనార్దన్, బాబు మోహన్ మల్లేష్,శ్రావణి రెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారునికి భూమి పూజ.


- పాల్గొన్న తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్.



**శుభ తెలంగాణ :** ప్రజలకు అందుబాటులో అనేక పథకాలను ప్రవేశ పెడుతూ పేద బడుగు బలహీన వర్గాల అందరికీ బిఆర్ఎస్ పాలనలో అందరికీ ఫలాలను ప్రతి ఒక్క కుటుంబం ఆస్వాదించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్నారని గృహలక్ష్మి లబ్ధిదారుడు నూకల శ్రీను అన్నారు. గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారందరికీ అతి తొందరలోనే కట్టుకునే విధంగా బిల్లులను వారి వారి ఖాతాలోకి జమ చేయబడ్డతాయని లబ్ధిదారులు ఇబ్బందులకు గురి కావద్దని ఎంత తొందరగా గృహలక్ష్మి లబ్ధిదారులు ఇల్లులు కట్టుకుంటే అంత తొందరలో బిల్లులు కూడా పడతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకం పెట్టడం లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవని తాసిల్దార్ అశోక్ కుమార్ అన్నారు .పూజా కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం,మాజీ ఎంపిటిసి ఐలబోయిన సమ్మక్క , బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు మండల కుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలి.

- ప్రాజెక్ట్ అధ్యక్షులు తిరుపతమ్మ,కార్యదర్శి రఫియా బేగం.
- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలు.



**శుభ తెలంగాణ** :అధిక భారంతో పనులు చేయించుకుంటూ తీవ్ర ఒత్తిడి కి లోనఅవుతున్న అంగన్వాడి టీచర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. గూడూరు మండలం లో సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్లు వారి యొక్క సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా మొండి చేయి చూపుతున్నారని ప్రతి విషయానికి అంగన్వాడిచర్ల సేవలను వినియోగించుకుంటూ వారికి తగిన విధంగా న్యాయం జరగట్లేదని ప్రాజెక్టు అధికారి తిరుపతమ్మ నిరవధిక సమ్మెలో అన్నారు. అంగన్వాడిచర్లకు మద్దతుగా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సంఘీభావం తెలిపి అంగన్వాడి ఉద్యోగస్తులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఎటువంటి షరతులు లేకుండా మెయిన్ టీచర్ గా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించి,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా 5లక్షలు అంగన్వాడి టీచర్లకు చెల్లించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది.భాగంగా ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ కార్యదర్శి రఫియా బేగం కోశాధికారి స్వరూప మరియు మంజుల లలిత పారిజాతం అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## చిట్టి గుండెను కాపాడుకుందాం

**నిమ్స్ లో 24 నుంచి ఉచిత శస్త్రచికిత్సలు**

**శుభ తెలంగాణ :** చిన్నారులకు హృదయ సంబంధ వ్యాధులుంటే తల్లిదండ్రులు పడే బాధ వర్ణ నాతీతం. రూ. లక్షలు వెచ్చించి ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరిగే స్తోమత చాలామందికి ఉండదు. అలాంటి వారికి నిమ్స్ లో ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా చేయను న్నారు. దీని కోసం బ్రిటన్ వైద్యులు, నిలోఫర్, నిమ్స్, ఓ బృందంగా ఏర్పడినట్లు ఆదివారం ఆసుపత్రి డైరె క్టర్ నగరి బీరప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'చార్లెస్ హార్ట్ హీరోస్ క్యాంపు' పేరుతో బ్రిటన్ పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ దన్నపునేని రమణ ఆధ్వర్యంలో పది మంది వైద్యులు ఇక్కడికి రానున్నారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి అయిదేళ్ల వయసు వారికి పుట్టుకతో, జన్యుపరంగా వచ్చే గుండె సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపనున్నారు. పైసా ఖర్చు లేకుండా ఆరో గ్యశ్రీ, సీఎం సహాయనిధితో నిర్వహించనున్నారు. గత ఏడాది కూడా వారంపాటు చికిత్సలు నిర్వహించి 9 మంది చిన్నారులకు ప్రాణం పోశారు. నెలన్నర వయ సున్న ఓ చిన్నారికి తొలిసారిగా ఎక్మో యంత్రంతో వైద్యం అందించి కాపాడారు. తాజాగా ఆసుపత్రి కార్డియో థొరాసిక్ విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వర రావు నేతృత్వంలో రోజూ 2-3 శస్త్రచికిత్సలు చేయను న్నారు. ఇతర వివరాలకు 040-23489025 ఫోన్ నంబ రుకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట లలోపు సంప్రదించి తెలుసుకోవచ్చు.

# బియ్యం బ్రాండ్ల సంచుల పేరుతో పీడీఎస్ బియ్యం నయా దందా

- పీడీఎస్ బియ్యం విచ్చల విడిగా అర్ధ రాత్రి పక్క రాష్ట్రంకి తరలింపు
- జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న దిన చర్యగా బియ్యం దందాలు
- పక్క సమాచారంతో పీడీఎస్ బియ్యంను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు



**శుభ తెలంగాణ** :కొమురం భీం జిల్లా// జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న పీడీఎస్ బియ్యం దందాలు. అర్ధ రాత్రి వాహనాలలో పక్కనే వున్న మహారాష్ట్రకి తరలింపు. ఇక్కడ 10 రూపాయలకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో 18 రూపాయలకు అమ్ముకోవడం దిన చర్యగా నడుస్తోంది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఆసిఫాబాద్, రెబ్బెన, కెరమెరి, వాంకిడి, సిర్పూర్ నియోజకవర్గ%శీ%లోని కగజనగర్, బెజ్జూర్, కౌటల లలో ఈ దందా విచ్చలవిడిగా నడుస్తున్నట్టు తెలుస్తుంది. నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. పీడీఎస్ బియ్యాన్ని వివిధ రకాల బ్రాండ్ కి సంబందించిన టమాటో బ్రాండ్, జెఎస్ఆర్ బ్రాండ్ కి సంబందించిన బియ్యం బ్యాగ్ లలో నింపి తరలిస్తున్నారు. గత నెలలో బెజ్జూర్ లో 70 క్వింటాలు పీడీఎస్ బియ్యం మహారాష్ట్రకి తరలిస్తుండగా పట్టుకున్న టాస్కోఫ్ర్స్ పోలీసులు.
నిన్న టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు జైనూర్ లోని కిరణ దుకాణంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలి%శీ%చుటకు సిద్ధం వుండగా సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేపట్టగా ముత్యపు.అశోక్ కి సంబందించిన కిరణ దుకాణంలో 10 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్య%శీ%ను వివిధ కంపెనీలకి చెందిన బియ్యం బ్రాండ్ల పేరుతో అమ్ముటకు సిద్దంగా ఉన్న వాటిని పట్టుకొని జైనూరు పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు.
ఈ టాస్కులో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ సందీప్ కుమార్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పీసీ మధు, రమేష్,సంజీవ్ పాల్గొన్నారు.

## బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు రాజ్యాధికారం - బీసీల ఐక్యవేదిక



**శుభ తెలంగాణ :** బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు రాజ్యాధికారం కావాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.
బీసీల ఐక్యవేదిక సమావేశం కొండాపూర్ లోని ఒంగురు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో నిర్వహించారు.
బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీల ఐక్యత మరియు బీసీ భవిష్య ప్రణాళిక గురించి హాజరైన బీసీలు చర్చల్లో పాల్గొని అభిప్రాయాలను తెలిపారు.
బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలు ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని, అందుకొరకు 15 మంది ముఖ్య కార్యకర్తలతో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.. ప్రణాళిక అధికారమే అంతిమ లక్ష్యం మన 54 శాత%శీ% బీసీల కొరకు ఐక్యవేదిక బలోపేతం చేసి ముందుకు పోదామని స్పష్టం చేశారు.
మన బీసీలు పార్టీలో ఉన్నా బీసీ సమాజానికి సేవ చేయాలని, కమిటీ సభ్యులు వచ్చే సమావేశంలో అందరూ బీసీలను ఏకం చేసిమన సంఘంలో చర్చిస్తూ ముందుకు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు ఎన్నికల కంటే ముందు భారీ ఎత్తున పదివేల బీసీ జన%శీ%తో సమావేశం ఏర్పాటు చేద్దామని విద్యా, వైద్యం విషయంలో మన బీసీలకు తోడ్పాటు అందించి మనమందరం ఆదర్శంగా ఉందామని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.
పోలీస్ స్టేషన్ లలో కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో బీసీలకు సహాయం చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, నర్సింలు ముదిరాజ్ శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష, మల్లేష్ యాదవ్, మియాపూర్ నరసింహ ముదిరాజ్, కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సరోజినమ్మ కార్యదర్శి వెంకటమ్మ, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, గౌస్ భాయ్, వెంకట్ అరవింద్ కెవిఆర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియల్లో పాడేమోసిన గ్రామ సర్పంచ్-బొడ్డు శ్రీనివాస్

**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామంలో శ్రీరామదాసు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి .చెందారు వారి యొక్క అంతక్రియల్లో పాల్గొని పాడేమోసిన గ్రామ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్ , పట్నం లక్ష్మయ్య , వనం శేషు ,వారి కుటుంబ సభ్యులు. పాల్గోన్నారు..



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**శుభ తెలంగాణ** :చింతపల్లి మండలంలోని బొత్యతండా కు చెందిన టిఆర్ఎస్.బీజేపీ పార్టీలకు చెందిన 100 కుటుంబాలు నేడు కాంగ్రెస్ పార్టీలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వెంకటయ్య గౌడ్.సింగిల్విండో వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి. ఎంపీటీసీ కొర్ర చందు నాయక్ ల ఆధ్వర్యంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ గారి సమక్షంలో వారు హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేవరకొండ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయుటకు అందరూ కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో బాసు నాయక్ బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు. పవన్ టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరితో పాటు టిఆర్ఎస్. బీజేపీ లకు చెందిన కిషన్.లక్ష్మణ్.లక్పతి. దేవా. శంకర్.మోతిలాల్.జబ్బార్. అనిల్.కిషన్.మంగతా. భీమా.దాసు. వల్యా. హేము.వినోద్.లక్ష్మణ్.నవీన్.రాజేష్.రూప్సింగ్. రవి.సిద్దు.నగేష్.శివ.రాము.రాజు.లక్ష్మణ్. రమేష్.శివ.లు ఉన్నారు.ఈకార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు.తదితరులు పాల్గొన్నారు

## నాపై వచ్చిన ఆరోపణలు అన్నీ అవాస్తవం

**భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్**



**శుభ తెలంగాణ :** కుక్కునూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అరుణ్ కుమార్, విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించారని వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.
ఈసందర్భంగా సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు నాపై వచ్చిన ఆరోపణలని అవాస్తవం నేను పిల్లల పట్ల ఎప్పుడు అసభ్యకర పదజాలం వాడలేదు అలాగే నేనెప్పుడూ పిల్లలను నా సొంత బిడ్డలుగా చూసుకున్నాను ఈ మధ్యకాలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ నరసింహారావు అతను రిటైర్మెంట్ తీసుకున్నాడు హెచ్ఎం గా నాకు ఇన్చార్జ్ ఇస్తారేమోనని నాపై ఇటువంటి ఆరోపణలని పుట్టించడం జరిగింది. ఈ ఆరోపణలన్ని అవాస్తవం నేను పిల్లలు పట్ల ఎప్పుడు అసభ్యకర పదజాలం వాడలేదు అని వెల్లడించారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**దొంతం చంద్రశేఖర్ రెడ్డి**

**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని మంగళవారం రోజున మండల కేంద్రము లో ప్రాథమిక వైద్యశాల వద్ద ఆరోగ్య మహిళా సెంటర్ ప్రారంభ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విచ్చేస్తున్నారు కావున చింతపల్లి మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధికారులు,పాత్రికేయ మిత్రులు పాల్గొన్నగలరు

## శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



**శుభ తెలంగాణ** :సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కొరకు ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జాబితాలో పేర్లు నమోదు చేయాలని, గత ఎన్నికలలో తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఈసారి ఓటర్లకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా, 100% పోలింగ్ శాతం అయ్యేలా చూడాలని, అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసిన వివరాలు బి ఎల్ ఓ దగ్గర ఉన్న ఓటర్ల జాబితా తప్పనిసరిగా పరిశీలించాలని, స్పెషల్ క్యాంపయింగ్ ద్వారా ఎంత శాతం ఓటర్ నమోదు చేశారు వాటికి సంబంధించిన వివరాలు అన్నీ డాటాలో పొందుపరచాలని సూచించారు. అలాగే మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న పీవీటిజి ఓటర్లు, ఆదివాసి గిరిజనులకు సంబంధించిన ఓటర్లు అలాగే సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్స్ అందరిని గుర్తించి కేటగిరీ వైజ్ గా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయాలని, 18 నుండి 19 సంవత్సరాలు నడుస్తున్న ప్రతి ఒక్కరికి ఎవరిని వదలకుండా ఓటరు జాబితాలో నమోదు చేసి ఈసారి జరగబోయే ఎలక్షన్లలో ప్రతి పోలింగ్ స్టేషన్లో 100% పోలింగ్ అయ్యేలా చూడాలని, ప్రతి పోలింగ్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.
ముఖ్యంగా వికలాంగులు, 80 సంవత్సరాలు నిండిన వారు, సెక్స్ వర్కర్లకు
వెబ్సైట్లో నమోదు చేసి తప్పనిసరిగా మార్కింగ్ వేయాలని, కాలేజీ మరియు పాఠశాలల్లో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి, బి ఎల్ ఓ యాప్ మరియు ఓటర్ హెల్ప్ లైన్ గురించి వివరించాలి

## పోడు పట్టాలు పొందిన రైతులు గిరి వికాస్ బోరు వేయుటకు అప్లై చేసుకోగలరు

**శుభ తెలంగాణ** :తెలంగాణ ప్రభుత్వం పోడు పట్టాలు పొందిన రైతులకు శుభవార్త తెలియజేసింది ప్రతిష్టాత్మకంగా అందించిన పోడు పట్టాలకు గిరి వికాస్ బోరు వేయుటకు ఒకే కుటుంబానికి 5 ఎకరాలు కంటే తక్కువ భూమి కలిగిన రైతులు అర్హులు త్రీఫేస్ కరెంట్ 200 మీటర్ల దూరంలో అందుబాటులో ఉన్న ఇద్దరు రైతులు అంతకంటే ఎక్కువ రైతులు కలిసి 10 ఎకరాల్లో బ్లాక్ గా ఏర్పాటు చేసుకోగలరు దీనికి పిసా గ్రామసభ తీర్మానం కావాలి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు

# జస్టిస్ రాజశేఖర్ రెడ్డి సహకారం మరువలేనిది

- చౌటుప్పల్ కోర్టును సందర్శించిన జస్టిస్ రాజశేఖర్ రెడ్డి
- చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి

**శుభ తెలంగాణ :**జస్టిస్ రాజశేఖర్ రెడ్డి చౌటుప్పల్ కోర్టు ఏర్పాటుకు అందించిన సహకారం మరువలేనిదని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం జస్టిస్ రాజశేఖర్ రెడ్డి చౌటుప్పల్ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం జస్టిస్ రాజశేఖర్ రెడ్డి కోర్టు ఆవరణను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ అడిషనల్ కోర్టు, సీనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు జస్టిస్ రాజశేఖర్ రెడ్డి సహకారం అవసరమని అన్నారు. చౌటుప్పల్ లో కోర్టు ఏర్పాటు కావడానికి వారు ఎంతగానో కృషి చేయడం జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాల పరమేష్, ఉపాధ్యక్షుడు టి పరమేష్,




ఎలమోని శ్రీనివాస్, చలపతి, వేణు, జెల్లా రమేష్, శేఖర్, స్వాతి, గంగాదేవి రవీందర్, శ్రీశైలం, భిక్షమయ్య, బిక్షపతి, సత్యనారాయణ, నరసింహ, జంగయ్య, శ్రీకాంత్, ఎండి ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం నాడు భక్తులతో మారుమోగిన శివనామం



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా మోస్రా మండలంలోని చింతకుంట గ్రామ పంచాయితీ సిద్దుల గుట్ట దేవాలయంలో శ్రావణమాసం ఆఖరి సోమవారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఉపవాసాలతో పాల్గొని. శివ నామంతో కిక్కిరిసిన శివ భక్తులు శ్రావణమాసం ఉపవాసంతో శివుని దర్శనం చేసుకుని శివనామంతో స్వామివారి ప్రవచనాలు శివ నామంతో ఆలకిస్తూ కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న కోట విద్యాసాగర్ రెడ్డి



**శుభ తెలంగాణ** :వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బొడ్రాయి నాభి శిలా,శ్రీ ముత్యాలమ్మ కళ్యాణ మహోత్సవానికి సీనియర్ అడ్వకేట్ కోట విద్యాసాగర్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శనం చేసుకుని టెంకాయలు మొక్కులు సమర్పించుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ భక్తజన సందోహం మధ్య ఈ పండుగ జరగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన,తెలియజేశారుఈ కార్యక్రమంలో కోట సుమతి, కోటరామ్ సుభాష్ రెడ్డి,కసిరెడ్డి ప్రసూనారెడ్డి, తూడి స్పందన తదితరులు పాల్గొనడం జరిగింది.ద

## రోడ్లను బాగు చేయించండి సారు

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు
అరిగోసలు పడుతున్న ప్రయాణికులు
వెంకటాపురం గ్రామవాసి కొత్త రామచంద్రు



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని వేముల కొండ గుట్టకు వెళ్లే ప్రధాన కూడలి లింకు రోడ్డు అలాగే చిత్తాపురం నుండి వేములకొండ వెళ్లే దారులకు ఎమ్మెల్యే వచ్చి పది సంవత్సరాలు దాటిన ఇంతవరకు తట్టేడి మన్ను పోయించలేదు. స్థానికుల కు ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినతిపత్రం అందజేసిన ఇంతవరకు ఎవరు స్పందించలేదు.
మాజీ చైర్మన్ దయాకర్ రెడ్డి 35 సంవత్సరాల ముందు వేసిన మట్టి రోడ్డు మాత్రమే ఇంకా ఉన్నది.
వేములకొండ మేజర్ గ్రామపంచాయతీ 5000 మంది జనాభా ఉండే గ్రామము గ్రామానికి 10 గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్డు వర్షం పడితే రోడ్డు కుంట మయంగా తయారవుతుంది 10 గ్రామాలకు లింకు రోడ్డు అది ఇప్పటివరకు ఈ రోడ్డు బీటీ రోడ్డు వేయాలని వినతి పత్రం అధికారులకు ఇచ్చిన స్పందిస్తలేరు.
ఎమ్మెల్యే స్పందించి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలి అని వెంకటాపురం గ్రామవాసి కొత్త రామచంద్రు మీడియాతో తెలియజేయడం జరిగింది.

## నూతన సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బండపల్లి లో గ్రామంలో సోమవారం నాడు నూతన సొసైటీ భవన నిర్మాణానికి 16 లక్షల రూపాయల నిధులతో నూతన సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే హనుమంతు సిందే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు అందరూ తెచ్చుకోవడానికి ఇబ్బందులు లేకుండా స్థానికంగా ఉండే విధంగా చేస్తూ ప్రజలకు ఇబ్బందులను తొలగిస్తూ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమాన్ని కోరుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరికంతో బాధపడకుండా అభివృద్ధి చెందే దిశగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నా రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్ ,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి, బండపల్లి గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ వాసరి సావిత్రి రమేష్, సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ శపథం రెడ్డి, వైస్ చైర్మన్ పొట్టి రాములు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి బాబు సింగ్ ,సొసైటీ డైరెక్టర్లు %ఎ%శ్రీరామ్ ,ఎంపిటిసి నారాయణ, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 90వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర

ప్రతి అడుగు రేపటి మార్పు కోసమే

**శుభ తెలంగాణ :**రేపు రానున్న రోజుల్లో సమస్యలను పరిష్కరించి –పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పాదయాత్ర ఏకైక లక్ష్యం– రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్
గడపగడపకు బిజెపి కార్యక్రమం భాగంగా ఈరోజు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీనగర్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధు రెడ్డి , నాగుల్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ తో పాదయాత్ర నిర్వహించారు.
ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాయమాటలు చెప్పే ప్రభుత్వాన్ని, కబ్జాలను ప్రోత్సహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పై ప్రజలు తిరుగుబడుతున్నారు, వారిని ద్వేషించుకుంటున్నారు. వారికి ఓటు హక్కు అడిగి నైతిక హక్కు కోల్పోయారు అన్ని వర్గాల ప్రజలను మాయ మాటలు చెప్పి నట్టేట ముంచిన ఈ ప్రభుత్వానికి ఈయన బుద్ధి ఓటు



ద్వారా చెప్పాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు.అవినీతి పాలన పోయి సుపరిపాలన రావాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీబీ రావు, కనకదుర్గ, సూర్యనారాయణ, సుధాకర్ రమణకుమారి, అనిల్ కుమార్ యాదవ్, అజయ్, మహమ్మద్ గౌస్, అర్జున్, మొదలగువారు పాల్గొన్నారు,

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీ ఉద్యోగులు



**శుభ తెలంగాణ :**అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని అంగన్వాడీ టీచర్లు హెచ్చరించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిలో బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువమంది ఉన్నారని, ఏళ్ల తరబడి ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కల్పించలేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్ గా మార్చారని, కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని గుర్తు చేశారు. ఈ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వీఆర్పి, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినట్లే తమను కూడా పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కొంగరి కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ, చందు యాదవ్,
నాగరాణి, సుజాత, జ్యోతి, స్రవంతి, సంధ్యా, ఫర్జానా, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏస్ ( ACE ) శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన


**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11 సెప్టెంబర్ 2023 సోమవారం నాడు 'ఏస్'(%ూజజు%) శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిసోర్స్ పర్సన్ కౌశిక్ మాట్లాడుతూ డిగ్రీ తర్వాత విద్యార్థులకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని సమగ్రంగా ఉపయోగించుకుని విద్యార్థులు తమకు ఆసక్తి కలిగిన రంగంలో ముందుకు కొనసాగాలని సూచించారు. అందుకు తమ వంతు సహాయం అందిస్తామని, ఉన్నత విద్య, ఉపాధి కల్పన, ఉద్యోగ రంగంలో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్




ఫారుఖీ అధ్యక్షత వహించగా కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. శ్రీనివాసులు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆవేస్ మోయుద్దిన్, డాక్టర్ డివి రావు, డాక్టర్ ఉపేంద్ర, నరేందర్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్లో బీఆర్ఎస్ లోకి భారీ వలసలు..

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**శుభ తెలంగాణ :** హస్తినపురం డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ దేవాలయం ఆవరణలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త నారగొని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది బీజేపీ నాయకులు బారాస పార్టీలోకి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో చేరిక కావడం జరిగింది. ముఖ్యంగా బీజేపీ పార్టీలో చురుకుగా పనిచేసే కందకట్లశివ కుమార్ రెడ్డి, పెండ్యాల మధు సాగర్, వాకిటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఆశయాలు, వారు చేసే అభివృద్ధి నచ్చి తెరాస పార్టీలోకి చేరిక కావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బారాస పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి ఇ పార్టీలో చేరడం జరుగుతుంది అని తెలిపారు. బారాస పార్టీ ప్రధాన లక్ష్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు, సాధించుకున్న తెలంగాణలో అన్ని రంగాల్లో గొప్ప విజయాలను పార్టీ సాధించిందని తెలిపారు. గడిచిన సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అద్భుతాలు సాధించింది. విజయాల దిశగా దూసుకెళ్లింది. మంచినీరు, సాగునీరు, సంక్షేమం, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో గొప్ప విజయాలు అందుకుంది. బారాస పార్టీ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, మహిళలు, నాయకులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.


## రూ.2 కోట్ల నిధులతో సగరకుల ఆత్మ గౌరవ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు మరియు బిసి కమిషనర్ చైర్మన్ వకులాబారణం కృష్ణమోహన్




**శుభ తెలంగాణ :**రాజేంద్రనగర్ లోని కోకపేటలో సగర కులస్తులకు ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల భూమిలో రూ.2 కోట్ల నిధులతో సగరకుల ఆత్మ గౌరవ భవన నిర్మాణ పనులకు సోమవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసీఆర్ అన్ని కుల వృత్తుల ఆత్మ గౌరవం పెరిగే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. కుల వృత్తుల ప్రోత్సాహంలో భాగంగా సగర కులస్తుల సైతం అర్హులైన వారందరికి 100% సబ్సిడీతో లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అద్భుతంగా పేరు గాంచిన ఇంటింటికి మంచినీళ్లు అందించే తెలంగాణ రాష్ట్ర పథకం మిషన్భ భగీరథకు సగర కులస్తుల దైవం భగీరథ పేరు పెట్టి సీఎం కేసీఆర్ గౌరవించారని అన్నారు. ట్యాంక్ బండ్ పై భగీరథుని విగ్రహం కోసం కృషి చేస్తామని అన్నారు. సగర కులస్తులను బిసి – డి నుండి బీసీ – ఏ గ్రూపులో చేర్చాలన్న డిమాండ్ ను సీఎం కేసీఆర్ కి తెలుపుతామని అన్నారు. రాష్ట్ర యువజన క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా అన్ని వర్గాల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి వర్గానికి ఆత్మ గౌరవ భవనాల నిర్మాణంలో భాగంగా నేడు సగర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తునందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకులాబారణం కృష్ణమోహన్, సగర కుల సంఘం రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, పాల్గొన్నారు.

## పోరాట పటిమ ఉంటేనే ఇండ్లు వస్తాయి:సీపీఐ



**శుభ తెలంగాణ :** ప్రజల్లో పోరాట పటిమ ఉంటేనే అనుకున్నది సాధిస్తారు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పిలుపునిచ్చారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నాంచారమ్మ బస్తీలో స్థానికులకే మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఎరుకల సంగం అధ్యక్షుడు జగన్నాథం గంగయ్య ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్ష కు మద్దతు తెలిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేదల భూముల కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టులు కాదా అని కొనియాడారు. గత రెండు వారాలుగా దీక్ష లు చేస్తున్న కూడా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుఉ వ్యవహరించడం చాలా బాధాకరం అయిన విషయం అన్నారు. స్థానికులు చేస్తున్న దీక్షకు మద్దతు లభించేదాక పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాది రెడ్డి, బాత రాజు నర్సింహ, హేమలత, సుధాకర్, నాగయ్య, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో చౌటుప్పల్ మున్సిపల్ సిబ్బంది నిరసన



**శుభ తెలంగాణ :** ఔట్సోర్సింగ్ కింద పని చేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. ఔట్సోర్సింగ్ విభాగంలో అన్ని శాఖల కార్మికులకు పర్మినెంట్ అవుతుండగా, మున్సిపల్ సిబ్బందికి మాత్రం పర్మినెంట్ కావడంలేదని ఆరోపించారు. మున్సిపల్ సిబ్బంది తమ విధులు నిర్వహిస్తూనే శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 11, 12వ తేదీలలో నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోని ఎడల తదుపరి కార్యక్రమాలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసోజు నరసింహాచారి, లింగాల బాలరాజు, సిలువేరు అంజయ్య, బుచ్చి రాములు, హమీద్ పాషా, రవి, పందుల వెంకటేష్, ఉపేందర్, నరసింహ, అంజయ్య, యాదయ్య, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన మలిదశ ఉద్యమకారుడు చంద్రశేఖర్ గౌడ్


- కండువగప్పి పార్టీలో ఆహ్వానించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్
- బీఆర్ఎస్ అందరికీ అండగా ఉంటుంది
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**శుభ తెలంగాణ :** సీఎం కేసీఆర్ సారథ్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, బీఆర్ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పలు పార్టీలకు చెందిన నాయకులు, బీసీ నాయకుడు కోటగిరి చంద్రశేఖర్ గౌడ్, ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ పోరాటంలో కీలక భూమిక పోషించిన నాయకులను ప్రోత్సహించడంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎప్పుడూ ముందుంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే కాదని అది ఓ కుటుంబం లాంటిదని, కుటుంబంలోని ఏ ఒక్క సభ్యుడికి ఇబ్బంది వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కడుపు మండుతుందని, వారు చేసే కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బీఆర్ఎస్ యువ నాయకులు డిఎస్ రవిచంద్ర, ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రామ్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మెరుగు శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, నాయకులు తోట సురేష్, సంజీవరెడ్డి, ఖాజామియా, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు...

**కండువాలు కప్పి ఆహ్వానించిన టిపిసిసి ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు కొలన్ హనుమంత్ రెడ్డి...**



**శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి చేరికలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి వందలాది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతుండటంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోంది. తాజాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 129వ డిజిజన్ సూరారం పరిధిలో సంజయ్ గాంధీనగర్‌కు చెందిన రోషన్‌తో పాటు 300 మంది బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ అవినీతి పాలనపై నిరంతర పోరాటం చేస్తున్న.. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ ప్రతినిధి కొలన్. హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో 300 మందికిపైగా చేరారు. ఈ కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. అవినీతి పాలన సాగిస్తోన్న బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేస్తుందంటూ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. అవిజె జేమ్స్, సిద్దనోళ్ళ సంజీవ రెడ్డి, వీరేష్ గుప్తా, సంగం వెంకటేష్, బుజ్జి (అనిల్), సంతోష్ ముదిరాజ్, హనీఫ్, బాబన్, విక్రాంత్, సిరాజ్, నదీమ్, నర్సింహా, మొండి సాయి కృష్ణ, నిఖిల్ రెడ్డి, వసంత్ కుమార్, 126 జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ వార్డ్ మెంబెర్ గణేష్, ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మహిళ నాయకులు అన్నపూర్ణ, సువర్ణ మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయాలి

- సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్.,
- గణేశ్ వేడుకలపై ఇంటర్ డిపార్ట్ మెంటల్ సమన్వయ సమావేశం
- ఇన్సిడెంట్ ఫ్రీగా, ఘనంగా వేడుకలు జరుపుకోవాలి - సీపీ



**శుభ తెలంగాణ :** రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., ఈరోజు పోలీసు అధికారులు, జి హెచ్ ఎం సి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి టి ఎస్ ఎస్ పి డి సి ఎల్, ఫైర్ సర్వీసెస్, ఇరిగేషన్, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ రెవిన్యూ, పంచాయతీ రాజ, మున్సిపల్ డిపార్ట్మెంట్ ఎం ఏ యు డి తదితర శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి (బి జి యు ఎస్) ప్రతినిధులతో కలిసి సైబరాబాద్ సీపీ ఆఫీసులో ఇంటర్ డిపార్ట్ మెంటల్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. ఈ నెల 18వ తేదీన ప్రారంభమై, సెప్టెంబర్ 28 వరకూ కొనసాగే గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలన్నారు. ఈ ఏడాది 1200 వరకు వినాయకుల ప్రతిష్ఠ ఉండొచ్చని అంచనా వేశామన్నారు. గణేశ్ నిమజ్జనం సజావుగా సాగేందుకు పోలీసులు 24 %శ% 7 పని చేస్తున్నారన్నారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో అందరు ఇన్స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ నిమజ్జనం మొదలుకొని అంతా ముందుగా ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన కోరారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నిమజ్జనం జరిగే చెరువుల వద్ద ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసి సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన విధుల్లో ఉండే ఉద్యోగులు, అధికారులు, వలంటీర్లకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు(బి జి యు ఎస్) ప్రతినిధులు లేవనెత్తిన పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. నిమజ్జనం దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ పై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీలపై దృష్టి సారించాము. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు.

అనంతరం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఐఏఎస్., మాట్లాడుతూ.. జి హెచ్ ఎం సి, మున్సిపాల్ సిబ్బంది తో కలిసి శానిటైజేషన్ పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు. అన్నీ శాకాలతో సంన్వయమ్ చేసుకుంటూ పనిచేస్తున్నామన్నారు.

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. నిమజ్జనం సందర్భంగా జి హెచ్ ఎం సి అధికారులు ముందుగానే చెరువులు, బేబీ పాండ్స్ లను సూచించాలన్నారు. వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుంతలుగా ఉన్నరోడ్లను పూడ్చేలా %=ఒదీ% అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, భారీ కేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఐఏఎస్., సైబరాబాద్ అడిషనల్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ నారాయణ్ నాయక్, ఐపీఎస్., మాదాపూర్ క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్ సింగేన్వర్, ఐపీఎస్., మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ హర్షవర్ధన్, ఐపీఎస్., మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీ సందీప్ , బాలానగర్ డీసీపీ శ్రీనివాస్ రావు, శంషాబాద్ డీసీపీ నారాయణ్ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, ఎస్బీ ఏడీసీపీ రవి కుమార్, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి (బి జి యు ఎస్) జనరల్ సెక్రెటరీ డాక్టర్ భగవంత్ రావు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి వైస్ ప్రెసిడెంట్ కరోడిమల్ నర్సింగ్ పురి, బి జి యు ఎస్ రాచకొండ ఇన్ చార్జ్ శశిధర్, బి జి యు ఎస్ శేరిలింగంపల్లి జోన్ ఇన్ చార్జ్ బుచ్చి రెడ్డి, బి జి యు ఎస్ కూకట్పల్లి జోన్ ఇన్ చార్జ్ మోహిత్, బి జి యు ఎస్ సభ్యులు జీవన్, ప్రీతం, మళ్ళా రెడ్డి, పృథ్వీ గౌడ్, బుక్క గోపాల్, అంజనీ కుమార్, కొమరయ్య, శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ ఆర్డీఓ జనార్ధన్ రావు (రాజేంద్రనగర్), ఎంపీడీవో లు ఆంజనేయులు, మహేశ్వబౌ, ఫారూక్ హుస్సైన్, వినయ్ కుమార్, శ్రీకాంత్, పంచాయతీరాజ్ శాఖ సూపర్ ఇంటెండెంత్ శ్రీనివాస్ రావు, వేణుగోపాల్ లాలయ్య, రెవెన్యూ శాఖ నుంచి తహసిల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ అశ్విన్ కుమార్ (కుత్బుల్లాపూర్), %ఎవీఔూడాదీ% నుంచి డిఓపి స్వామి, డిజిఎం మహేశ్, బిసిఎస్ సాయి రాంరెడ్డి., జిహెచ్ఎంసి నుంచి డి సి మోహన్ రెడ్డి (కూకట్పల్లి), డిసి కృష్ణయ్య (కూకట్పల్లి), జెడ్ సి శ్రీనివాస్ రెడ్డి (శేరిలింగంపల్లి), డి సి రవి కుమార్ రాజేంద్రనగర్, డి సి మల్లా రెడ్డి (గాజుల రామారం), డి సి సురేశ్ (పటాన్ చెరు), ఎస్ ఈ చిన్న రెడ్డి (కూకట్పల్లి), ఈ ఈ గోవర్ధన్ గౌడ్ (కూకట్పల్లి), ఈ ఈ సత్యనారాయణ (మూసాపేట్), ఈ ఈ కృష్ణ చైతన్య (కుత్బు బుల్లాపూర్) డి ఈ ఈ క్రాంతి కుమార్, అగ్నిమాపక శాఖ డి ఎఫ్ ఓ పూర్ణచందర్ (రాజేంద్రనగర్), ఏడిఎఫ్ఓ లు శ్రీనయ్య, విజయ్ కుమార్, సైదులు, శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఓ లు ఫరీద్, సుభాష్ రెడ్డి, ఎం ఏ %ఒ% యు డి ఫల్గుణ్ కుమార్, మున్సిపాల్ కమీషనర్ (మణికొండ), డి సి లు శరత్ చంద్ర (బండ్లగూడ),

సురేందర్ రెడ్డి (నార్సింగి), త్రిలేశ్వర్ రావు (మేడ్చల్), జ్ఞానేశ్వర్ (శంకర్పల్లి), డి సి రవి కుమార్ (రాజేంద్ర నగర్), డి ఏ ఓ చేవెళ్ళ సుదర్శన్ రెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ మను (సివిల్ అసిస్టెంట్ సర్జన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా), మున్సిపల్ కమీషనర్ వెంకన్న (షాద్ నగర్), ఆర్టిఏ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, ఆర్టిఏ ఎం వి ఐ రవి కుమార్ (మేడ్చల్), ఆర్టిఏ ఎం వి ఐ విజయ్ రావు (రంగా రెడ్డి), ఇరిగేషన్ ఏ ఈ ఈ లక్ష్మి నారాయణ, టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ నుంచి ఏ ఈ లు సాయి కృష్ణ (కొత్తూర్), ఏ ఈ శ్రీధర్ (నందిగామ), ఏ ఈ సత్యనారాయణ, ఎస్ ఈ గోపాయ్య (రాజేంద్ర నగర్), ఇరిగేషన్ %ఒ% క్యాడ్ ఏ ఈ ఈ నిఖిల (కడ్తాల్), డి ఈ ఈ నళిని, ఆర్ %ఒ% బి ఎన్ హెచ్ డి ఈ ఈ రామ కృష్ణ, జీహెచ్ఎంసీ జోనల్ డీసీలు, మున్సిపల్ కమీషనర్లు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్ బీ, టీఎస్ఎస్పీడీసీఎల్, ఇరిగేషన్, ఫైర్ సర్వీసెస్, మెడికల్ అండ్ హెల్త్ఎన్ డెపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే తెలంగాణ వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి..

**నాంచారమ్మ బస్తి(డబుల్ బెడ్ రూం) ఏకలవ్య కాలనిలో సిపిఐ జెండాను ఆవిష్కరణ..**




**శుభ తెలంగాణ :** భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని పనామా చౌరస్తా నుండి సాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించడానికి బైకులపై బయలుదేరిన పార్టీ శ్రేణులను హయత్ నగర్ సిఐ, వనస్థలిపురం పోలీసులు అడ్డుకోని పనామా నుండి ర్యాలీ ప్రదర్శన జరగకుండా చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు ద్వారా తెలంగాణ ప్రాంతం విముక్తి కాబడింది పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచి మూడువేల గ్రామాలకను విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని కామ్రేడ్ చాకలి ఐలమ్మ ఒక మహిళ దొరలకు ఎదురు తిరిగిన రోజులవి రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి నాయకత్వంలో జరిగిన పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించబడినది అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని కానీ సాధించిన తెలంగాణలో నేడు కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటికి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ వారోత్సవాలను అధికారికంగా నిర్వహించకుండా మూర్కత్వంగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని ప్రభుత్వమే తెలంగాణ వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదికారంలేకున్నా పేదల ఇంటి స్థలాల కోసం భూ పోరాటాలు చేసి మహానగరంలో అనేక బస్తీలను ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ర్యాలీ నిర్వహిస్తుంటే అడ్డుకోవడం సరికాదని రాష్ట్ర వ్యాప్తంగా 10 సెప్టెంబర్ 2023 తేదీ నుంచి 17 సెప్టెంబర్ 2023 వరకు వారోత్సవాలను సిపిఐ నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఎల్బినగర్ నియోజకవర్గంలో నిర్వహించడానికి వెళుతుండగా భాగ్యాలత భారత్ బెంజ్ షోరూం దగ్గర పోలీసులు అటకాయించిసుమారు మూడు గంటల పాటు నియోజకవర్గ కన్వీనర్ తో పాటు సుమారు 100మంది పార్టీ శ్రేణులు నిర్బంధించారు. వారోత్సవాలను జరుపడం కూడా నేరంగా పరిగణించడం సరికాదన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాంచారమ్మ బస్తి(డబుల్ బెడ్ రూం) ఏకలవ్య కాలనిలో ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, నియోజకవర్గ కో కన్వీనర్ బాతరాజు నరసింహ, మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ, నియోజకవర్గ సమితి సభ్యులు సుధాకర్, ఇమ్రాన్, రాములు గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, సక్రు నాయక్, సుభద్ర, సరిత, శ్రీదేవి, కృష్ణ, కళ్యాణి, సుజాత, దీపిక, శివ, జ్యోతి, విమల, శ్రీధర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్
- ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**శుభ తెలంగాణ :** కొమురం భీం జిల్లా// అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయం ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ స్మరణార్థం ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అటవీ అధికారులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా కలప స్మగ్లర్లతో తీవ్ర వాదులతో పోరాటం చేసి, వారు చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల అత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను గుర్తు చేశారు. ఇప్పటివరకు 3 దశాబ్దాలలో దాదాపు 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధిక మంది కలప స్మగ్లింగ్ కాంట్రాక్టర్ల చేతిలో అమరులైననూ కొందరు వన్యప్రాణుల బారి నుంచి, మరికొందరు నక్సలైట్ల దాడులతో ప్రాణాలు వదిలారని తెలిపారు. ఏది ఏమైనా అడవుల సంరక్షణ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అడవుల సంరక్షణ లో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్అధికారి అప్పలకొండ, కార్యాలయ సిబ్బంది కీర్తిపాల్, జిల్లా, డివిజన్ కు చెందిన అటవి శాఖ సిబ్బంది, ఆసిఫాబాద్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 106వ రోజు ప్రగతి యాత్ర....

**ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డ్ ని అభివృద్ధి చేస్తున్నం - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్.....**

**డి పోచంపల్లి వార్డ్ నెంబర్ 6 లో 20లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్....**



**శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ డి పోచంపల్లి 6వ వార్డ్ లో ప్రగతియాత్ర లో భాగంగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ పర్యటించారు.అనంతరం 20లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా అక్కడక్కడా నెలకొన్న భూగర్భడ్రైనేజీ, అంతర్గత రోడ్లు, కరెంటు పోల్స్, తీగలు మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీ అభివృద్ధే తమ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డ్ ని అభివృద్ధి చేస్తున్నం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులూ, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరుల పాల్గొన్నారు.

## మద్దిరాల మండలంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**శుభ తెలంగాణ :**మద్దిరాల మండల కేంద్రంలో వివిధ సంఘాలకు చెందిన గాడిదల కలింగం, మధాసు యాదగిరి, రాంపాక ఉప్పలయ్య ,అక్బర్, బర్పటి వెంకటయ్య, లింగరాజు, రామ్ నర్సయ్య, అవిలయ్యా, ఉపేందర్,రమేష్, జడల వెంకన్న, రాములు, కిరణ్ వారితో పాటు సుమారు 200 వందల మంది సభ్యులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం లో చేరడం జరిగింది.నూతనంగా బీఆర్ఎస్కెవి పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, అనంతరం కార్మిక విభాగం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ మరియు ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర /వెంకన్న, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి మరియు మద్దిరాల గ్రంధాలయ చైర్మన్ కోడి శ్రీను యాదవ్ మరియు మల్లు కాపోతాంరెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్ పాత గ్రామంలో బొడ్రాయి భూమి శంకుచక్ర పూజ కార్యక్రమం..

- **ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, ఎంపిటిసి - 2 తాటిపల్లి సౌమ్యరమేష్ గౌడ్, సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్..**



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం కేంద్రంలో అబ్దుల్లాపూర్మెట్ పాత గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర బొడ్రాయి భూమి, శంకుచక్ర పూజ కార్యక్రమం ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, ఎంపిటిసి - 2 తాటిపల్లి సౌమ్యరమేష్ గౌడ్, గ్రామసర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ శంకుచక్ర పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్టులోని బొడ్రాయి పండుగ అంటే మేము చూడలేదు మా తాతలు ముత్తాతల కాలం నాడు బొడ్రాయి ప్రతిష్టించినది ఇప్పుడు చిన్నగా ఉండడం వల్ల అదే స్థానంలో నూతనంగా బొడ్రాయికి భూమి పూజ శంకుచక్ర పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మాకెంతో సంతోషంగా ఉందని ఎంపీపీ ఎంపీటీసీ టు గ్రామ సర్పంచ్ తెలిపారు అనంతరం అబ్దుల్లాపూర్మెట్ గ్రామంలో 15 రోజుల్లో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టించాలన్నారు. సెప్టెంబర్ 16న గణపతి పూజా కార్యక్రమం, సెప్టెంబర్ 17న హోమం బోనాలు, సెప్టెంబర్ 18న బలిజల్లడం, సెప్టెంబర్ 19న వనభోజనాల కార్యక్రమం నిర్వహించుకోవాలని పెద్దలు నిర్ణయించారు. అబ్దుల్లాపూర్మెట్ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట గ్రామంలో ఊరంతా కులం మతం భేదం లేకుండా పండగలాగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది..



**శుభ తెలంగాణ :**భూమి కోసం, భుక్తి కోసం దోపిడీ, వెట్టిచాకిరి వ్యతిరేకంగా జరిగిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన తుర్కయంజాల్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించడంతోపాటు తెలంగాణ సాయుధ పోరాట స్మృతులను గుర్తు చేశారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి నిర్మూలించాలని నిజాంకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. ఆ పోరాటంలో భాగంగా 10 లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని అన్నారు. నైజామును గడగడలాడించిన తెలంగాణ సాయుధ పోరాటానికి దేశ చరిత్రలో గుర్తింపు ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధం లేని కొన్ని రాజకీయ పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని అన్నారు. 11 సెప్టెంబర్ నుండి 17 సెప్టెంబర్ వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరుగుతున్నాయని ముగింపు సందర్భంగా 17వ తేదీన హైదరాబాదులో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, గువ్వల రాజు, భాస్కర్, గోవర్ధన్, పల్లపు శివకుమార్ ఆనంద్, శ్రీకాంత్, కోటియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు యూరియా కొరతను తీర్చాలి



**పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి**

**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న అన్ని సహకార పరపతి సంఘాలలో ఏ ఒక్క గోదాంలలో చూసిన యూరియా లేక రైతులు ఆందోళన చెందుతున్నారు రైతులు క్యు లైన్లు కడుతున్నారు. ఉదయం నుండి బారులు తీరుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి గోదాంలలో యూరియా సమృద్ధిగా నిల్వ ఉన్నదని ఆయన పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నారు కానీ ఇక్కడ చూస్తే అందుకు విరుద్ధంగా ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి కరెంటు రోజుకు పదిసార్లు ట్రిప్ అవుతుంది కరెంటు కష్టాలు మళ్ళీ తెలంగాణలో వచ్చినాయి. దాని వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అని విలేకరుల సమావేశంలో అరుర్ పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా భువనగిరి నియోజవర్గ యూత్ అధ్యక్షులు వెలిమినేటి సురేష్ , పెంటయ్య దాసు రైతులు పాల్గొన్నారు.

## పులిగిల్లలో నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక

- **పాల్గొన్న గౌడ సంఘం పెద్దలు, సభ్యులు**



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో అధ్యక్షుడు గా మెరుగు మహేష్, ఉపాధ్యక్షులుగా బందారపు భూపాల్, కార్యదర్శిగా మెరుగు విజయ్ గా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ కమిటీలో డైరెక్టర్లు గా పచ్చిమట్ల రమేష్, ఆలేటి రమేష్, మెరుగు మల్లేష్ ,మెరుగు సత్తయ్య, పంజాల సత్తయ్య ఆలేటి స్వామి గా నూతన కమిటీని నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరుగు మహేష్ మాట్లాడుతూ ఈ పులిగిల్ల గౌడ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కొండల్, ఆలేటి పెద్దులు, మెరుగు రాములు, మెరుగు వెంకటేశం, పూత సత్తయ్య, మాద బాలరాజు, పలుసం అంజయ్య, బందారపు దశరథ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ భీమా పెట్టుబడితో అధిక భద్రత చిన్న మొత్తంలో... సొంత గ్రామంలోనే....!

### గ్రామీణ తపాలా జీవిత భీమాతో ఎంతో మేలు

**శుభ తెలంగాణ :** దేశంలో ఎక్కువ జనాభా గ్రామాల్లో నివసిస్తుండగా, చాలా మంది వ్యక్తులు తమ యొక్క, తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం ఎలాంటి ప్రణాళికను రూపొందించుకోలేకపోతున్నారు. నేటికాలంలో ప్రజలంతా జీవిత భీమా(లైఫ్ ఇన్సురెన్స్) అంటే భయాందోళనలకు గురవుతున్నారు. అందుకు వివిధ కారణాలు ఉన్నప్పటికీ అందులో ముఖ్యమైనవి మాత్రం అధిక ప్రీమియంలు, ఎక్కువ కాల వ్యవది. ఇటువంటి వివిధ కారణాలకు చెక్ పెడ్తూ మన సొంత గ్రామాల్లోనే అద్భుతమైన స్కీంలు అందుబాటులో ఉన్నాయి. అదే గ్రామీణ తపాలా జీవిత భీమా(రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్). దీనిని మన సొంత గ్రామంలోని పోస్టు ఆఫీసులో కట్టుకోవచ్చు. దీనిలో అతి తక్కువ ప్రీమియంలతో పాటుగా అధికబోనస్ పొందే అవకాశం ఉంది. మరియు దీనికి వేరుగా ఏజెంట్స్ లేకపోవడంతో వారి కమిషన్ కూడా బోనస్ రూపంలో అందుతుంది. చిన్న మొత్తంలో సొంత గ్రామాల్లోనే డబ్బులు పొదుపు చేసుకునేందుకు పోస్టాఫీసులలో ఎప్పటి నుండో పోస్టల్ ఇన్సూరెన్స్ స్కీములు చాలా అందుబాటులో ఉన్నాయి. పేద, ధనిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరు ఈ పోస్టల్ భీమాను కట్టుకోవచ్చు. దీని ద్వారా తమకి అనుకోకుండా మరణం సంభవించినా కుటుంబ సభ్యులపై తమకి గల ప్రేమానురాగాలను చిహ్నంగా వారి భవిష్యత్తుకు అండగా నిలబడేందుకు దోహదపడతాయి. మీరు లేకపోయినా వారి భవిష్యత్తుపై మీ ముందుచూపు మీరు ఎల్లప్పుడూ వారితోనే ఉన్నారనే ధైర్యాన్నిస్తాయి.

గ్రామీణ తపాలా జీవిత భీమాలో 6 రకాల సేవలు

గ్రామీణ తపాలా జీవిత భీమాలో 6 రకాల భీమా సేవలు అందుబాటులో ఉన్నాయి. హోల్ లైఫ్ పాలసీ(గ్రామ సురక్ష), ఎండోమెంట్ పాలసీ(గ్రామ సంతోష్), కన్వర్టబుల్ హోల్ లైఫ్ పాలసీ(గ్రామ సువిధ), యాంటిసిపెటేడ్ ఎండోమెంట్ పాలసీ(గ్రామ సుమంగల్), 10 సంత్సరాల ఆర్ఎల్పిఐ(గ్రామ ప్రియ), పిల్లల పాలసీ(బాల జీవన్ భీమ) వంటి పలు భీమాసేవలు అందుబాటులో ఉండగా పాలసి తీసుకునేటప్పుడు 19 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన వారు పాలసీ తీసుకునేందుకు అర్హులు. భీమా మొత్తం 10,000 నుండి 10 లక్షల వరకు ఉంటుండగా ఎంచుకునే పాలసీ, కాలపరిమితిని బట్టి అది నిర్ణయించబడుతుంది. పాలసీదారుడు మధ్యలోనే మరణిస్తే భీమా మొత్తాన్నిబోనస్ తో కలిపి వారు ఎంచుకున్న నామినికి లేదా చట్టబద్ధమైన వారసులకు అందచేస్తారు. కాగా తపాల భీమ చేసుకున్న వ్యక్తులు పాలసి మధ్యలోకూడా నామినిని మార్చుకునేందుకు, పాలసి ద్వారా రుణాన్ని పొందేందుకు, బాండ్ పోయినా కాలిపాయినా డూప్లికేట్ బాండ్ ఇవ్వడం వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. ఇంకా తపాల భీమా గురించిన వివరాలు కావాలన్నా, తపాల భీమా తీసుకోవాలన్న దగ్గరలోని పోస్టు ఆఫీసును సంప్రదించండి.కరువు పని డబ్బులు పెన్షన్లే కాదు. పోస్టల్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్

పోస్టు ఆఫీసు అంటే కేవలం కరువు పని డబ్బులు, పెన్షన్లే అన్న భావన గ్రామాల్లోని ప్రజల్లో ఉంది. కాని గ్రామాల్లోని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో స్కీమ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిని గ్రామాల్లోని ప్రజలు ఉపయోగించుకుంటే బాగుంటుంది అని రెడ్డిగూడెం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ తనిఖీలో భాగంగా తెలియజేయడం జరిగింది.

## బాచుపల్లి లోని ఐశ్వర్య ఉడిపి రెస్టారెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్...



**శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సియాపిల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లోని ఐశ్వర్య ఉడిపి రెస్టారెంట్ ని ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ముఖ్యఅథితిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్రాజ్ యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ సునీల్ రెడ్డి, రవికాంత్, దశరథ్, ప్రవీణ్ గౌడ్, కార్పొరేటర్లు ఆగం రాజు, చిట్ల దివాకర్, కోలన్ వీరేందర్ రెడ్డి, బాలాజీ నాయక్, సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

- **పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు**



**శుభ తెలంగాణ :**ఖమ్మం మంచికంటి భవన్ లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ పోస్టర్ ను కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అద్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని,2023-24 బడ్జెట్లో గీత కార్మికులకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని,కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రా నలుమూలల నుండి వేలాదిమంది తరలివచ్చి మహాధర్నాలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్,గాలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com